కథాసంక్షేపోత్సవం

నిజానిజాలు

"నర్సమ్మ లేచిపోయింది! లేచిపోయింది!" ఈ మాటే, ఆ రోజు ఉదయం, ఉళ్లో పాచిముఖాలన్నింటికీ చర్చనీయాంశమైంది గొల్లపాళ్లలో, పెట్టు చేమ్లో, నీలాటిరేవులో, ఒక దగ్గరేమిటి, ఆ ఊరి వాతావరణం అంతా ఈ మాట త్రుళ్లణంలో వ్యాపించిపోయింది

"ఏదీరా! యెంకా! మీ బుగత గారి బుల్లెమ్మ లేచిపోయినాదిగద ట్రా!" అంటూ అయ్యగారి గొడ్లను చేలోకి తోలుకు పోతూన్న పాలేరు తల్పుల్లో అన్నాడు ముసురు పెళ్లాన్ని తీసిన మరిడెయ్య!"

"అయ్యింది! అనుకున్నంతపనీ అయి దీ! మొగుడొదిలిన ముండను ఇంట్లో పెట్టుకొన్నందరం అవదుటే కాస్తి!" అంటూ పొరుగింటి వ్యాఖ్యానం చేశాడు మూడేళ్లయ్య సమర్తాడి యిల్లో కూర్చోపెట్టుకున్న కూతురికి సంబంధం తెచ్చుకోలేని కూర్మయ్య!"

"అరె! బ్రదర్! నే నలా బాల్లవిధిలో నుంచి బర్తున్నప్పుడు ఎంతయిదిగా చూచేదనుకున్నావ్ ఆ అందాలభరిణి! అలా, బాణాల్లాంటి చూపులు పారేస్తూ నా మనసును దొంగలించుకుంటూంటే "బిస్" అయిపోయే హాడ్నంటే నమ్మ ఆ అమ్మాయ్! ఇంతికీ ఏ దౌర్భాగ్యుడితో పాయిం చేసిందంటావ్!" అంటూ తిరేదో మూల్యవస్తువు పోగొట్టుకొన్నట్టు స్నేహితుడిదగ్గర తన బాధంతా వెళ్లబోసుకుని విచారించాడు కెలవుల కింటికొచ్చిన ఓ "నేత్రా నందస్వామి!"

"ఎంత కాడీ తిరగకపోతే, బోలెడు డబ్బు తిని యెదాన్నబోసి పెండ్లాడిన మొగుడు ముండాకొడుకు ఎందుకు విడిచిపెట్టాడు కాస్త! బుచ్చుక్కా!" అంటూ మొగుడు కూటుని, పాలేరు వంకడితో గ్రంథం సాగిస్తూన్న, మహా పతివ్రతాశిరోమణి కెల్లెమ్మ మగమాద వేలేసుకుంది "జ్ఞానా కెల్లక్కా! నాలుతిన్ని, అత్తారింటికి పంపేయ్యాలేగాని, అలా ఇంట్లో కూర్చోపెట్టుకు కేటే ఏ అపాయమొస్తుందో జరుగుతుంది మరి మొగాడికి తెలియకపోయినా, ఆడకూతురు ఆ లచ్చమ్మ కున్నా ఈ పాటి జ్ఞానం ఉండొద్దూర్లా! అయినా! మన కెందుకులే! మన్ని ఆడిపోసుకుంటారు మధ్యన!" అంటూ సమాధానం చెప్పబోయి పురాణం శాస్త్రిలగారితో కలిసి బుర్రమ్మ!"

బ్రాహ్మలూ, కాపులూ, రెడ్లూ, వారి వనులూ ఒకటేమిటి, ఆ ఊళ్లో ప్రజఅంతా రచ్చబండదగ్గఱ చేరారు తుణంలో! కొంత మంది, దగ్గన ఒక్కకూతురూ ఇంటికి వచ్చేట్టిందన్న శోకంతో నూతిలో పడబోతూన్న లచ్చమ్మను అపుచేశారు మరికొంతమంది, ఈ అపనింద భరించలేక, ఉరిపెట్టుకుని చనిపోతూన్న రామయ్య తండ్రిని నివారించి, రచ్చబండదగఱకు తీసుకొచ్చారు ఏవైయ్యేవడి బాట్టూన్న రామయ్యను, అతనికూతురు లేచిపోవటం వలన అయన అజాగ్రత్తవల్లనే జరిగినట్టు అందరూ జాల్గుంవిధాలా మందలించారు గహజంగా కల్యావళిషుడైన ఆ వృద్ధుడు, ముసుకుల్లాంటి ఆ మాటలు మనస్సులో నాటటం వల్ల చాలాబాధ పడిపోయాడు అన్నింటికీ తిలొగి, కొయ్యబారిపోయి, అలానే మానంగా వుండిపోయాడు

చూస్తూచూస్తూండగానే ఎంత ఘోరం జరిగిపోయింది! ఇలా అవుతుందని కలలో కూడా అనుకోలేదు రామయ్య! పుభగా పెండ్లయ్యేక, కాపురానికి వల్లి మూడేళ్ళు సవ్యంగా భర్తతో కాపరంజేసి ఒక్కరాత్రికి రాత్రి పుట్టింటికి పారిపోయివచ్చిన కూతురు గంగి అప్పటికి ఇప్పటికీ ఆ ముసలి తల్లిదండ్రులకు ఓ పెదసమస్యే అయిపోయింది "ఏమమ్మా! ఎప్పటికప్పుడు సర్వ్"కాఖ్యాలు అనుభవిస్తూన్నానని, నా భర్త నన్నెంతో సుఖపెట్టేస్తూన్నారని, ఆ విషయంలో మరేమీ బెగపెట్టుకోవదని ఉత్తరాలు రాసేదానివే! మరెందుకిలా పారిపోవచ్చావ్ తల్లీ!" అని తలిదండ్రులు చేరదీసి అడిగితే నర్సమ్మ జవాబు చెప్పిందిలా-ఏమ్రా! ఈ సంగతి నన్ను తరచితరచి అడగకండి ఎంతైనా యీ విషయం నేను చెప్పదల్చుకోలేదు మీకుకూడా కష్టమైతే నా ద్రోవను నేను పోతాను!' పైగా పెదరాగంకూడా పెట్టింది "పోనీ! ఈ మాటలెత్తి దీని కొంగు కతకష్టం కలచేయాలీ!" అని వాళ్లిద్దరూ ఒకర్నొకరు సమాధానపర్చుకొని, కూతురితో ఇగ అన్నారు "పోనీలేవే నర్సూ! ఇ తదానికి ఏడ్చేందుకు? లేకలేక పుట్టిన నిన్నే మొగాడిలా చూచుకొంటూ, ఏనాడో దేముడిచ్చినపాటిలో, ముసలి అంతిని బ్రతుకుదాం! నీకంత కష్టంకలించే మొగుడూ వద్దూ! ఆ పొడుకొప్పురం వద్దు-ఏడ్వకు చిట్టి తల్లి" అని కూతుర్ని బుజ్జగించి ఊరుకొన్నారు

అయినా! ఊళ్లో నలుగురూ నాల్గు విధాలా తమ్మాడిపోసికొంటుంటే ఖాతరు చేయక వాళ్లలా ఉపేక్షించటంవల్ల తర్వాత తర్వాత అంతఘోరం జరుగుతుందన్న సంగతి వాళ్లు ముందుగా ఊహించుకోలేకపోయారు పుత్రికా వాత్సల్యమే తలిదండ్రుల హృదయాల్లో ఎక్కువస్థలం ఆక్రమించుకోవటమే వాళ్ల నిర్లక్ష్యానికి కారణమేమో!

నర్సమ్మ పెళ్లే ఓ నాటకంలా జరిగింది ప్రశాంతంగా భర్త అండలో ప్రథమ సంవత్సరం గడిపింది ప్రపంచంలో ఏ భర్త తన భార్య నన్ని విధాల సుఖపెట్టడం చూడలేరు అని గర్వపడేది నర్సమ్మ జోగారావు కూడా ఆమె నట్లానే చూచేవాడు ఎక్కడో త్రోత్త చీర చూచినా అది వెంటనే నర్సమ్మకు తెచ్చి కట్టబెట్టేవాడు ప్రొద్దుట పదినుంచి, సాయంత్రం అయిదుగంటలవరకూ నర్సమ్మవియోగం అనుభవిస్తూ ఆఫీసు పైన్సులో తేలటానికే చాల బాధ పడిపోతూండేవాడు అయిదూ అయ్యేసరికల్లా ఎగిరి గంతులేస్తూ, ఇంటికి పుషాటుగా చేరుకొనే టప్పటికి గడపలోనే, నర్సమ్మ అతన్ని హృదయపూర్వకంగా ఆహ్వానించి చేతిలో ఫైల్సు తీసికొని, జేడివేడిగా కాఫీ ఇంతి యిస్తే, దేవీ ప్రసాదంలా పుచ్చుకొని ఆనందపారవశంలో ఓలలాడేవాడు జోగారావు పట్నవాసపు ప్రాణాలకు అహ్లాదం కల్పించే పిసినూటూ, నాటకాలు, డ్యాన్సు పార్టీలకూ నర్సమ్మా, జోగారావులు వారం వారం వెళ్తూంటే, చుట్టు ప్రక్కల కుటుంబాల వాళ్లు తుర్వ్యపడేవారు "ఔనన్రా! తిండి గడించిపడేసిన అని కొద్దో గొప్పో వుంది తనూ! సెలయ్యేసరికి ఓ మూరు రూపాయలు కంగ్మని తెచ్చి పడేస్తూడాయె! పిల్లా! పీచా! చక్కా పెళ్లాం, మొగుడూ; ఎక్కడకైనా వెళ్లారా ఎన్ని ఓపులైనా చేస్తారు! అని పొరుగు అమ్మలక్కలు పిల్చిదర్శిగా మాచి సంబరపడిపోయేవారు నర్సమ్మ తల్లిదండ్రులు కూడా, కూతుర్ని చూడటానికివచ్చి ఆమె అదర్శ సంసారం చూచి మురిసిపోతూ, ఇంటికి మరలేరు మొత్తంమ్మీద నర్సమ్మ, ఆఫీసూ మొదటి సంవత్సరమంతా, సంసారధాన్ని భర్త సహకారంవల్ల ముందుకు సాగించింది

రెండోసంవత్సరంలో, సౌభాగ్యసుభూతిని హస్తగతం చేసికొన్న జోగారావు సంసారంలో, మూడవ వ్యక్తి శోక్యం కలవేసి కొన్నాడు ప్రకాశరావు జోగారావు త్రోత్తగా వచ్చి చేరాడు జోగారావుపనిచేస్తున్న ఆఫీసులో! మొదలే సుభావగా వచ్చినా, క్రమంగా ప్రకాశరావు స్నేహంలతో పెంచాడు ఈ లతి ప్రకాశరావు దీక్షవల్ల హ్యాప్తమై, జోగారావును చుట్టబెట్టటమేకాక నర్సమ్మ జీవితానికే ఊరిత్రాడైంది. ప్రకాశరావు చలువవల్ల, అతని పాకచక్యం వల్ల ప్రపంచంలో వున్న దురభ్యాసాలన్నీ అంటుకున్నై! జోగారావుకు!

ఇంతెందుకు! తాంతవరకు ఏయింటి నైతే స్వర్గంలా చూచుకొంటున్నాడో, అదే యిప్పుడు జోగారావు దృష్టిపథంలో ఘోర నరకం! ఏ స్త్రీనైతే, తన దేవతా స్వరూపంలా ఆరాధిస్తూ వచ్చాడో, ఆ స్త్రీయే నేడతనికంటికి భయంకర రాక్షసిలా కన్పించసాగింది ఇంటా, బయటా వ్యంగ్యం తన చేయాల్సిన పనులు సరవేర్చలేకపోయేవాడు ఇంట్లో సాధ్వీమణి అయిన భార్య ఉండటం వల్ల అతనేమనుకున్నా, పూర్వపు లాగే ఆదరాభిమానాలు లభ్యపడేవి ఆఫీసులో వ్యంగా చేసుకొని పోయేవాడికే పుట్టగతులుండవే అలాంటి పరిస్థితుల్లో, బోలెడంత పని బాకాయిపెట్టూంటే, ఏ ఆఫీసరైనా తుమించి ఊరుకోగలడా! ప్రకాశరావుతోబాటు జోగారావునుకూడా రెండుసార్లు, ఘట్టిగా హెచ్చరించాడుఆఫీసర్ కంగ్లుకప్పుకుపోయి మూడోసారి కూడా తుమించరాని అపరాధం చేయటంవల్ల, మిత్రుద్వయం కాళ్లూ చేతను ఉద్యోగాలకు నీళ్లు వదులు కోవాల్సి వచ్చింది

ఈ విధంగా ద్వితీయ సంవత్సరానంతరానికి జోగారావు జీవితం దుమ్ముపాలైంది

తృతీయ సంవత్సరం ప్రవేశించింది నర్సమ్మ సంసారం మూడు ముక్కలూ అయింది ఊరుపేరూలేని ప్రకాశరావు సహితం జోగరావు కుటుంబీకుడయ్యేడు రోజు రోజుకూ, వాళ్ళిద్దరూ చేసే అగడాలు మితి మీరటంతోబాటు, ఉద్యోగం పద్యోగం లేని మూలకంగా ఇంట్లో నిధిని క్షేపాలు తరుగ జొచ్చినై! భర్తసాన్నిధ్యమే దొరకటం కష్టసాధ్యమై పోయిన నర్సమ్మ కెప్పుడైనా, అట్లాంటి మహత్తరావకాశం దొరికితే, భర్తను మంచి మాటల్తోనే కూకలేసేది, కాని ఫలితం శూన్యం! పైగా! భడవా! నీకెందుకే మగాళ్ళ సంగతులు నీ బ్రతుక్కి నాకు చెప్పావ్చేవ్! చూడు నిన్నేంచేస్తానో! అని దగ్గఱ దొరికిన దాంతో చితగొడితే రక్తాలు చిమ్మేవి శారీరకంగా కర్రే బాధల వల్లయితే నేం! నెమ్ము ప్రవర్తన వంటబట్టిన మొండి మనస్సు మూర్ఖత్వం పోవటం వల్లయితే నేం! నిష్ప్రయోజనే! నిత్యేపంలాంటి సంసారంలో నిప్పులు పోసిన ప్రకాశరావును మనస్సులోనే నిందిస్తూ మొగుడితోపాటు, ఆ విషసర్పానికి పాలుపోసి పెంచింది

నర్సమ్మ నెమ్మది తనమే ఆమె జీవితాన్ని సర్వనాశనం చేసింది ఈ మొత్తతనం ఆసరాగా తీసికొని, ఉన్న చరస్థిరాసులు మంటలో గల్పిన జోగారావు తన ప్రాణమిత్రుని సలహాపైన పెళ్ళాం మెడకూడా తడిమేశాడు- ఎన్ని చేసినా, ఎంతనీచర్వసిని కొచ్చినా, భర్త దైవమని పూజిస్తో భారత నారీ మణుల అడుగు జాడల్లో నడవసాగింది అయిల్లాలు దినదినానికీ, ఆమె సంసారస్థితి అధ్వాన్నమై పోతూన్నా, పుట్టింటికి కాపంత తెలియనిచ్చేది కాదు

ఇది ఆదర్శానికీ, న్యాయానికీ రోజులు కావు దుస్తంత్రాలకూ, మోసాలకే, విజయముచేకూరే రోజులు 'మంచి" - మంచి" అని ప్రాకులాడేవారు సర్వభ్రష్టులు కావాల్సిందే అట్టివారి మనుగడే, ఈ ప్రపంచములో దుర్భరమయిపోతుంది

ఆ రోజు జోగారావు యింట్లో లేడు ప్రకాశరావు ఒక్కడే వున్నాడు వంటింటిలో పనిపాటలు చేసికొంటూంది నర్సమ్మ పెల్లగా మంచినీళ్లు కావాలి అని వంటింటి దగ్గఱికొచ్చిన ప్రకాశరావు ఆమెమీద చేయి వేశాడు ఈ నీచాతినీచుడికారణంగా తన సంసారం శిథిలదశలోకొచ్చినా తుమించి ఊరుకొంటిగాని, చివరికి తన మూల్యమైన అభిమానాన్నే హరింపబూనే పరిస్థితిలో ఆమెలో పహనశక్తి దూరమైంది. ప్రచండ మయినక్రోధజ్వాలలామెలో ఉద్భవించాయ్ "ఛీ! పక్కా మాస్తూండగానే నా సంసారాన్నీ, నా గౌరవాన్నీ మట్టిలో గల్పినా నీకింకా తృప్తితీరలేదు అంటూ ప్రక్కనే వున్న రోకటిబండతో ఒక్కటే పెట్టు పెట్టినది "చచ్చావ్రా! బాబూ! అంటూ బయటకు వారితీశాడు చెబుతిన్న ప్రకాశరావు మరుక్షణంలోనే జోగారావు అక్కడకు వచ్చాడు నర్సమ్మ భర్త పాదాలమీద పడి, నన్నెందుకింతఅవ పేట్టారు మీకంతకష్టంగా వుంటే, నన్ను తెగనరికి శాంతించండి' అంటూ జరిగిన రభస అంతా విన్నవించుకుంది ఛీ! నీదురాలా! మంచినీళ్లుకావాలనొచ్చినవాడ్ని, చప్పేలా కొట్టి పైగా బెదవకబుర్లొకటా! పో! నీయిష్టంవచ్చినదగ్గరకు! నీమంచే నాకీ దరిద్రం-పో! నీముఖం నాకు చూపించకు! అని ఒళ్లు మంటనంచేసి, అర్ధరాత్రి, బయటకు గెంటేశాడు కంటికి మంటికీ గాకుండా ఏడుస్తున్న నర్సమ్మను

అంతే! ఆ రాత్రికారాత్రి మనస్సు రాయి చేసికొని, పుట్టింటికి కాలిబడకనే చేరుకుంది పుట్టింటికొచ్చాక, నర్సమ్మ జీవితం మరో కొత్తదశ అనుభవించాల్సి వచ్చింది ప్రజల కామెముఖం ప్రమాదంమీద కన్పించిన దే, వాళ్ల దూషణభూషణలకు అకు గురి కావాల్సొచ్చింది వృద్ధులయిన తలిదండ్రులకు తన మూలాన్ని హృదయవేదన సంభవించింది కాకుల్లాగానే లోకులవల్ల వాళ్లు నానామాటలు పడవలసిన పరిస్థితియేర్పడింది ఆమె ఉనికి పుట్టినంటికీ, మెట్టినంటికీకూడా కలతకు కారణమయింది యథార్థానికి, ఆమె ఉనికి ఈ ప్రపంచానికే బరువయిపోయింది

మూడవరోజు ఉదయానికి, పెద్దకాపుగారి పాడుభావిలో నర్సమ్మశవం తేలింది ఈ వార్తవిన్న రామయ్య దంపతులు గుండెలు బాదుకొంటూ విలపించారు ఏ పాపము ఎరుగని అమాయకురాల్ని బట్టుకు అడ్డమైన పిచ్చిమాతలూ అరిచిన అచ్చమ్మ బుచ్చమ్మలంతా ఈ వింత సంఘటనమాచి అర్థంకాక నోళ్లు తెల్లమొఖాలు వేశారు!!!

గ్రంథధ్వంసకారం

యస్ వి హైస్కూలు విద్యార్థుల పత్రిక

సంపాదకులు శ్రీ కృష్ణమాచార్యులు గిడబూరు యస్ వి హైస్కూలు విద్యార్థులతరఫున ప్రచురింపబడిన ఈ పత్రిక ప్రథమసంచిక మూకాల్యాలయానికి చేరింది విద్యార్థులు ఈ సంచికలో రచించినవ్యాసాలన్నీ యెంతో పురోగమనాన్ని సూచించుతున్నయ్ ప్రతివ్యాసంలోనూ సమగ్రమైన విషయ సేకరణ కనుపించుతున్నది సంచికను యింతి పొష్టవంగా తేకలిగిన విద్యార్థులను సంపాదకులను అభినందించుతున్నాం

* * *

గీతికా నవరత్నమాల

రచన శ్రీ ఎ గురుమూర్తిరాజు, మ్యూజిక్ టీచర్ బూథరకా పెకండరీ అండ్ హయ్యర్ గ్రేడ్ ట్రేయినింగ్ స్కూలు, నరసాపురపేట వెల 0 8 0

ఈ గ్రంథంలో దైవప్రార్థన, దేశప్రార్థన, పతాకప్రార్థన, మరపురాని మహాత్మ, నెహ్రూ అరువదోకటవ జన్మదినం, ఆంధ్రరాష్ట్రం, (కూటి) ఆంధ్ర అస్థానకవిఅష్టమయం, (నూతన) ఆంధ్ర అస్థానకవికి గీతాంజలి పశాజన విద్యాప్రచారం అనేకర్తికల లో తొమ్మిదిపాటలు స్వరసహితంగావున్నయ్ రచయితవీటిని 'దేశభ్యుదయ గీతికలు' అంటేమూర్తం అంగీకరించటానికి వీలు లేదేమో!

* * *

హిందూ కోడ్

(తెలుగు)

వ్యాఖ్యాత శ్రీ పి సి రెడ్డి ప్రాప్తిస్థానం - యం శేషాచలం అండ్ కో మద్రాసు 1 వెల 1 0 0

హిందూ న్యాయశాస్త్ర క్రోడీకరణచట్టమును సమర్థించుచూ రచయితఅందజేస్తున్న యీ గ్రంథ, తేటతెనుగు వాడుకభాషలో ఈ చట్టాన్ని సరించి తెలుసుకొనదలిచివున్న వారందరికీ చాలా వుపయోగకరంగావుంది మద్రాసుప్రభుత్వం, అంగీకరించిన కాళేశ్వరరావుగారి విడాకుల చట్టాన్ని గూడా యీ గ్రంథాంతంలో అనుబంధంగా అందజేస్తున్నారు

* * *

కల్పన

సంపాదకుడు యం జి కె మూర్తి ప్రచురణ విశాఖజిల్లా రచయితల సంఘం విశాఖపట్టణం వెల 0 8 0

విశాఖజిల్లా రచయితల సంఘం రిపబ్లికానుకగా ఈ సంపుటాన్ని అందజేస్తున్నారు ఈ సంపుటిలో, మంచిమంచి కథలూ, వ్యాసాలూ, గేయాలూ వున్నయ్ 'కల్పన' మాస పత్రికగా వెలువరించాలనే విశాఖజిల్లా రచయితల ఆశయం త్వరలో నిర్మింప గలదని ఆశించుతున్నాం

* * *

ప్రగతి

(నాటికలు)

రచయిత ఆచార్య ఆత్రేయ ప్రకాశకులు ఉదయసాహితి, గవర్నరుపేట విజయవాడ 2, వెల పన్నెండు అణాలు

మొదటి నాటకం

ప్రగతి మూలం రచించినది పెయింట్ జాన్ జి ఇర్విన్ నాటకంలో ప్రవేశపెట్టిన పాత్రలు, నాటికి పోషించిన విధానము, ఆయా పాత్రల మనః ప్రవృత్తి, ఇతి వృత్తము అన్నీ మనకు అసహజమైనవి ఈ రకమైన భావాలను, పాత్రలను నాటికి అసహజమైన వాతావరణంలో పెట్టి, కోరిన ఫలితంసాధించలేక పోవడంకన్న మూలాన్ని యథాతథంగా అనువాదం చేయడం మంచిది

రెండవది హరీంద్రనాథ్ ఛటోపాధ్యాయ రచించిన నాటికకు అనువాదం ఈ నాటకంలో అసంబద్ధాలు చాలా ఉన్నవి ఇతి వృత్తం కూడా కేవలం ప్రచారకోసం, విదేశాలలోని పరిస్థితులను ఆధారంగా చేసుకుని సృష్టించినదే అనువాదం పాత్రగా లేదు

* * *

అధ్యాత్మ సంకీర్తనలు

శ్రీ శాళ్ళపాక అన్నమాచార్యులు, శ్రీ వేంకటేశ్వర ప్రచురణలలో 22 వ కుసుమ సంపాదకులు ప్రా॥వి వి రామానుజస్వామి గారు శ్రీ పేటూరు ప్రభాకరశాస్త్రిగారిచే పరిశోధితము వెల 8 4 0

ఆంధ్రములో కడుంగడు విస్తృతముగా నున్న భక్తిభావ ప్రపూరితమగు గేయవాఙ్మయములో శాళ్ళపాక అన్నమాచార్యులవారి స్థానము అత్యున్నతము వీరు రేపాడలములో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వరులనామరూప మహిమాదికమును అనేక విధముల తెనిపి దీర కీర్తించియున్నారు

"ఏవం గ్రతి మరియిదమేవ తత్పావయితుం మతిఃపరంనాస్తి। సంసారదురితక్షయకారణాం। హింసావిరహిత మిదమేవ। కంసారాతక వేంకటగిరిపతేః ప్రకంసారా పశ్చాదిహ నాస్తి॥ అని వీరి సిద్ధాంతము

శ్రీ వేంకటనగరమును, వేదపేద్యుడును భవనంహరుడును అగు వేంకటేశ్వరుని వీరు పలువిధములు కీర్తించియున్నారు

ఈగ్రంథములో సఖ్యము, శ్రవణము, దాస్యము, వందన అర్చన, ఆత్మలో నెరు కీర్తన అను 9 భక్తి మార్గములకు యెన్నో ఉదాహరణ లివ్వవచ్చును గాఢమైన దైవభక్తిని, సంసారము నందత్యంత విరక్తిని, సత్యాహింసా ధర్మములను, ప్రపత్తిని బోధించు కీర్తనలు లెక్కకు మిక్కిలిగా నున్నవి వివిధ పాండిత్య సిద్ధాంతము ననుసరించి వీరు జీవుని అస్వతంత్రతను, పరమేశ్వరుని సర్వశక్తిత్వమును వర్ణించి, భగవత్ కృపాలేక ముక్తి ప్రాప్తించుచున్నారు వైష్ణవుల సదాచార సంపత్తిని గూర్చియు వైష్ణవులు లుండవలసిన తెరంగును గూర్చియు వీరు అనేక సంకీర్తనలు రచించియున్నారు

ఈ గ్రంథములో 32 రాగములలో 331 సంకీర్తనలలో కొన్ని సంస్కృతములోను కొన్ని సంస్కృతాంధ్ర మిశ్రమగు లలితభాషలోను, కొన్ని అచ్చ తెలుగులోను ఉన్నవి సంగీతశాస్త్రజ్ఞానములేనివారు గూడ పాడుకొనిఆనందించ దగినవిగానున్నవి ఇదివరలో వీరు 565 శృంగార సంకీర్తనలను, 80 అధ్యాత్మ సంకీర్తనలను ప్రచురించి యుండిరి ఇంకను 1746 అధ్యాత్మ సంకీర్తనలను 11 406 శృంగార సంకీర్తనలను ప్రచురించ వలసియున్నదని శ్రీ పేటూరి ప్రభాకరశాస్త్రి గారు వ్రాసిన ఉపోద్ఘాతము వల్ల తెలియుచున్నది ఈ కీర్తనలను గూడ త్వరలో ప్రచురించిన యెడల విద్యార్థులకు ఆధ్యాత్మికోన్నతికి ఎంతయు దోహదమగునని ఆశించుచున్నాం

* * *

కీర్తి

(నవల)

రచయిత శ్రీ సభాపతి ప్రచురణ ఆనంద బోధిని కార్యాలయం, మద్రాసు 1 పుటలు 800 వెల రూ 2/ లు

"గ్రామాలలో ధనిక భూస్వాముల నిరంకుశత్వానికి, దౌరన్యాలకు సరియై ఆత్మగౌరవంగల నిరుపేదరైతు కుటుంబాలు, నాశనమైపోతున్నవని చెప్పుటకు, పృథ్వీంధ్ర ఖండిత విషాదగాథ స్వల్పమొత్తాన్ని అప్పయిచ్చి, తీర్చలేనంతగా పెంచి, తిరతిరాలుగా పేద కుటుంబాలలో, భూస్వాములెలా బట్టిచాకిరీ చేయించుకొనేదీ, వీదలను హింసించుటకు వీదలనే సాధనంగా భూస్వాములెలా ఉపయోగించుకొనేదీ యీ నవలలో తక్కగా చిత్రింపబడినది సౌందర్యవతులైన నిరుపేద అనాథ అబలలు గౌరవంగా బ్రతుకగలుగుట యీసమాజంలో దుస్తరమని చెప్పుటకు కథానాయిక బంగారు జీవితాన్ని నిదర్శనంగా రచయిత పేర్కొన్నాడు రచన అందరికీ సుబోధకమైనశైలిలో ఉన్నది ముద్రణగూడ ఆకర్షణీయంగా ఉన్నది

* * *

హిందీ సాహిత్యకీ ప్రశ్నోత్తరీ

హిందీరచన లేఖకులు పండిత్ శ్రీరామ సందళర్మ, యలమంచిలి వెంకటేశ్వర్లుగార్లు ప్రాప్తిస్థానము - విద్యవనం, పాకుర్రు, కృష్ణాజిల్లా వెల 2 రూ

హిందీ విశారద, ప్రవీణ, సాహిత్య రత్న పరీక్షలకు వెళ్లు విద్యార్థులకు సాధనాభ్యాసముల రూపంలో ఉండగలదను ఉద్దేశ్యంతో ఆపరీక్షలకు పఠనీయప్రాయమైన హిందీసాహిత్య చరిత్రలమీద తయారుచేసిన ప్రశ్నలూ వాటికి సంగ్రహమైన సదుత్తరములూ ఇందులోఉన్నవి పరీక్షార్థులకు ఇది చాలా ఉపయోగకరంగా ఉండగలదనుటకు అక్షేపం లేదు ప్రాచీన సాహిత్యానికి సంబంధించిన సకల విషయములూ, ఇందులో పూర్తిగా ఇమిడినట్లే ఎంచవచ్చును దీని మూలపాఠ్యపుస్తకాల సింహావలోకనమంతా అధ్యర్థులకు లభించినట్లవుతుంది

పరీక్షార్థులకే కాక హిందీ సాహిత్య చరిత్ర జిజ్ఞాసువులకు కూడా ఇది యథోచితంగా ఉపయోగపడి తీరగలదని కూడా చెప్పవచ్చు

ఖరనామ సంవత్సర ఆంధ్రపత్రిక ఉగాది సంచిక

రచయితలకు విన్నపము

ఆంధ్రపత్రిక ఖరనామసంవత్సర ఉగాదిసంచికను ఉగాదినాటికే ప్రకటించగలందులకై ప్రయత్నములో నున్నాము

ఆంధ్రపత్రిక ఉగాది సంచికలు, సాంస్కృతిక సాంఘిక, సారస్వత, రాజకీయాది సర్వవిషయములలోను విజ్ఞాన ప్రబోధకములై, చిరంతన ప్రయోజనకరమైన విలువ గలిగియుండు సంప్రదాయము ఆంధ్ర పాఠకలోకమునకు సుపరిచితమైన విషయమే

తదనుగుణ్యముగ రచయితలు చిత్రకారులు, తమతమ ఉత్తమ వ్యాసములను, చిత్రములను, ఎప్పటి యభిమానములోనే సంచికకు పంపి, మా కృషిని సఫలీకృతమగునట్లు చేయ ప్రార్థన

సంచికను ఉగాదినాటికే వెలువర్చుటకు, ఈ మాసాంతము లోపుగానైన వ్యాసములు, కథలు, చిత్రములు మొదలైనవి మా కార్యాలయమునకు చేరకున్న కృషి సుకరము కాదుకాన త్వరలో రచనలను మూటగుదునట్లు సంపాదకులకు రచయితలకు విన్నవించుకొనుచున్నాము

ఇట్లు,

సంపాదకుడు.

హోమియో అండ్ బయో ఔషధములు

మూపద్ద పరిశుభ్రమైన హోమియోపతి అండ్ బయో కెమిక్సు, వైద్యశాస్త్ర పుస్తకములు, షుగర్ ఆఫ్ మిల్క్, గ్లోబ్యూల్స్, ఆయుధములు, చిన్నసీసాలు స్వదేశీ, విదేశీయారు అన్నిరకములు తొరకును

వివరములకు :-

GANESH HOMEO HALL,
56 Netaji Subhas Road Calcutta



పన్నెండు నీసాలు కలిగిన,
క్రొత్త స్టాకింగులో
జామా ఆయిల్
ప్రకటింపబడుచున్నది
కంపెనియర్ కాస్టు
"జామా ఆయిల్" అనే పేరు నీపామాన
ఉబ్బుగా ఎంతోను చేయబడితుండటం చూచుకొని,
అసలైన పరుసును మోసుకొంటూ తూడిపరచుకోండి
పరిశీలించి, దగ్గలకు జామా ఆయిల్
ప్రతిశోట అమ్మబడుతుంది
అమర్చంద్ రోషాచంద్
అమ్మకపు సొమ్మకారులు
మందులమనుల సిద్ధాంతకులు దీల్లీ
96 సైనియప్పబాయిర్ వీధి, పాత్రు కాలా, మద్రాసు



అంగవైకల్యము గలవారికి
మాయ అవయవాలు
ఒరుబీజము, పొత్తిళ్లపుట్టు పెట్టులకు,
మాతో సంప్రదించండి
పవెల్సు లిమిటెడ్,
బొంబాయి 4.
POWELLS LIMITED.
BOMBAY No 4.

వారఫలాలు

మార్చి 4 వ తేదీ మొదలు 10 వ తేదీ వరకు

(శ్రీ) రావినూతల ఆంజనేయులు

గ్రహస్థితి

శని బుధ గురు-రాహువులు(కుంభం) కుజ శుక్రులు (మీనం) రవి (కన్య) చంద్రుడు (మకర కుంభ-మీన-మేషాల్లో)

రాశ్యంతర గ్రహయోగములు

6 గురు రాహు(యుతి) 9 కుజశుక్రులు (కేంద్రం) 10 రవి రాహు (యుతి).

మార్కెట్టు మార్పులు

హైందవ రూపాయి మారకం రేటు హెచ్చించు ప్రయత్నాలు రాజకీయాల్లో కలుగుతివి-అందువల్లమార్కెట్టులలోఎక్కువ హెచ్చు తగ్గులు కలిగే సూచనలున్నవి పండిబంగారాలు ఏతుణంలోనైనా క్రిందికితగ్గే సూచనలు ఎక్కువ నూలూరబ్బరు వాటాలు తగుతవి డెప్రిస్యా ఇండియన్ అయిరన్, కొంత హెచ్చుతవి

మీ రాశిఫలం

మేషం (అశ్విని, భరణి కృత్తిక 1 పాదం)

తుదివారంలో మీకుటుంబ ఆరిక పరిస్థితులు తిరిగి కొన్ని మేలుగా యుంటవి మనస్సునకు శాంతి కలుగుతుంది శుభకార్యాల విషయమై కొంతకాలంగా బాధిస్తూయుండే సంశయాలు తీరిపోతవి ఉద్యోగ నౌకరీల్లో అధికారుల ఆదరణాసహాయం పొంద కలుగుతాయి భూములూ తోటలూ అభివృద్ధి ప్రయత్నాలు అనుకూలంగాయుంటవి పరిష్కారాలకూ ప్రయాణానికి 4, 5, 6 7 మంచివి

వృషభం (కృత్తిక 2, 3, 4 రోహిణి, మృగశిర 1, 2 పాదాలు)

ఈ వారంలో మీ వృత్తివ్యవహారాలు పరిస్థితులు ఇబ్బందుమంచు గతవారంలోలాగే యుంటవి ఉద్యోగనౌకరీల్లోముఖ్యమైన మంచిమార్పులు పొందుతారు ఆరోగ్యం మేలుగాయుంటుంది పుణ్యక్షేత్రాలు దర్శిస్తారు గ్రహబలం, యిండ్లూ వాహనాలూ, భూములూ కొనడానికి బాగాయుంది సంఘంలో హోదా పెరుగుతుంది రాజకీయాల్లో ప్రవేశం కలగడానికి యోగకాలం ప్రయాణానికి, పరిష్కారాలకూ నూతనయత్నానికి 6 నుండి 10 వరకూ బాగాయుంటుంది

మిథునం (మృగశిర 3, 4 పాదాలు ఆర్ద్ర పునర్వసు 1, 2, 3 పాదాలు)

ఈ వారంలో మీవ్యాపార వృత్తుల్లో క్రొత్త పనిక్కూడ బయలుదేరే సూచనలున్నవి కుటుంబపరిస్థితులు యథాతథంగా యుంటవి కుటుంబంలో శుభకార్యాది నిర్ణయంకలిగి ఆనందం లభిస్తుంది. ఆర్థికంగా కొంత కష్టపడవస్తుంది యంత్రాలూ-భూములూ కొనేప్రయత్నాలు మధ్యలో ఆగుతవి మధ్యాహ్నానంతరకు ఆరోగ్యం సరిగా యుండదు 9 10 లో పరిష్కారాలూ ప్రయాణం లాభకరం 9 శుభవార్త

కర్కాటకం(పునర్వసు 4, పుష్యమి ఆశ్లేష)

ఈ వారంలో వృత్తి వుద్యమాల్లో అనుకోదగిన మార్పులేమీ యుండవుకాని సంఘవ్యవహారాల్లో రాజకీయ రంగంలో ముఖ్యస్థానాలు కలవారికి గట్టిసమస్యలు తీయూరు అవుతవి ఆప్తులు సమయంలో సహాయపడరు 6 7 లో ఎటుపోనూ తోచదు 8 9, 10 లో వృథావ్యయం ఆజాగ్రత్తా అపవాదూ కలిగే సూచనలున్నవి కుటుంబంలో కూడా పేచీలు రేగుతవి 4, 5 ప్రయాణానికి, ము